# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 17.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 12 ‖ వెల (Price) రూ.6.50


షష్ఠి

మంగళవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పగలు 2-47 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 1-02 వరకు. వర్జ్యం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-56 వరకు. రాహుకాలం: పగలు 3-34 నుంచి సాయంత్రం 5-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-13 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-11 నుంచి రాత్రి 11-55 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-53 నుంచి రాత్రి 7-28 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## క్షిపణుల వర్షం



ఇరాన్-ఇజ్రాయెల్ భీకర దాడులు

ఇరాన్ దాడుల్లో 8 మంది మృతి

టెల్ అవీవ్‌లోని అమెరికా ఎంబసీ స్వల్పంగా ధ్వంసం

అణు ఒప్పందానికి టెహ్రాన్ గుడ్‌బై!


› 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# బీసీ కోటా ఔట్!

## స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లేనట్టే!

### పార్టీ కోటాతో సరిపెట్టే యోచన ఉన్న 22.79 శాతానికీ ఎసరు?




- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పాతర
- చట్టబద్ధంగా కాకుండా పార్టీ కోటాలో వర్తింపు
- మంత్రుల భేటీలో సూత్రప్రాయంగా నిర్ణయం
- కేంద్రం కోర్టులోకి బంతిని నెట్టే ప్రయత్నం
- అమలు అసాధ్యమని తెలిసినా నాడు హామీ
- ఒడిశా బాటలోనే ముందుకు సాగుతున్న వైనం
- మోసంపై ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'

**నవంబర్‌లో జరిపిన ఇంటింటి సర్వే ప్రకారం**

బీసీలు 1,64,09,179 మంది (46.25%),
బీసీ ముస్లింలు 35,76,588 (10.08%),
ఎస్సీలు 61,84,319 (17.43%),
ఎస్టీలు 37,05,929 (10.45%),
ఓసీ ముస్లింలు 8,80,424 (2.48%),
ఇతర ఓసీలు 44,21,115 (13.31%) మంది

'కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతాం. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ అమలుచేస్తాం'.. ఇదీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ. 18 నెలల అనంతరం ఇప్పుడు మాటమార్చింది. ఇప్పుడు బీసీలకు 42% కోటా ఇచ్చుడు సంగతేమో కానీ, ఇప్పటివరకు అమల్లో ఉన్న రిజర్వేషన్లకూ ముప్పు తెచ్చిపెడుతున్నది.

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ యూటర్న్ తీసుకున్నది. కేంద్రాన్ని సాకుగా చూపి స్థానికసంస్థల ఎన్నికల్లో చట్టబద్ధంగా కాకుండా, పార్టీపరంగా మాత్రమే రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమైంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సోమవారం జరిగిన మంత్రుల సమావేశంలో స్థానికసంస్థల ఎన్నికల విషయంలో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ప్రధానంగా › 3వ పేజీలో




ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణభవన్‌కు చేరుకుని కార్యకర్తలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, నేతలు బాల్కసుమన్, ఆర్‌ఎస్ ప్రవీణ్, పల్లె రవి తదితరులు

# స్థానికంలో మట్టి కరిపిద్దాం

## మోసకారి కాంగ్రెస్‌పై బరిగీసి కొట్లాడుదాం: కేటీఆర్

- తెలంగాణభవన్ గేట్లకు పోలీసుల తాళం



ఫార్ములా-ఈ కేసులో విచారణకు కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో సోమవారం తెలంగాణభవన్ గేట్లకు తాళం వేసిన పోలీసులు

కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆరేండ్లు పూర్తి

ఈ నెల 21న రాష్ట్రమంతా బీఆర్‌ఎస్ కార్యక్రమాలు

ఫార్ములా-ఈ లొట్టపీసు కేసు.. పనికిమాలిన ప్రశ్నలు

నేను తప్పు చెయ్యలేదు.. తలదించుకునే ప్రసక్తే లేదు

అక్రమ కేసుల్లో జైలుకు పంపాలనేది రేవంత్ ఆలోచన

తెలంగాణ కోసం అవసరమైతే మళ్లా జైలుకు పోతా!

చర్చకు రమ్మని సవాల్ చేస్తే రేవంత్ పారిపోయిండు

లోకల్ బాడీ ఎన్నికలపై బీఆర్‌ఎస్ శ్రేణులు గురిపెట్టాలి

ఏసీబీ విచారణ అనంతరం మీడియాతో కేటీఆర్

కేటీఆర్ సమూహశక్తి.. ముట్టుకుంటే భస్మమైతవ్

రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిగీసి కొట్లాడుతమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ నేతల నుంచి కార్యకర్తల వరకు అందరూ ఈ ఎన్నికలపై గురిపెట్టాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. 2019 జూన్ 21న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ప్రాజెక్టును ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి సోమవారం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.40 వరకు › 2వ పేజీలో

# పొంగులేటికి తలంటు!

### సీఎం సూచనలతో మంత్రిపై విరుచుకుపడిన పీసీసీ చీఫ్

**స్థానిక ఎన్నికల వ్యవహారంలో బయటపడిన విభేదాలు**



సీఎంను కాదని ముందుగానే ఎన్నికల వివరాలు వెల్లడించిన పొంగులేటి

మంత్రి తీరుపై సీఎం సీరియస్

మహేశ్‌గౌడ్ ద్వారా మందలింపు!

ఇతరుల శాఖల్లో వేలు ఎందుకు పెడుతున్నారన్న పీసీసీ అధ్యక్షుడు

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): 'దీపావళి కంటే ముందే బాంబులు పేలుతాయి.. ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయి' అంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డే.. తాజాగా స్థానికసంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని, ఈ నెలాఖరులోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందంటూ వివరాలు వెల్లడించారు. నిజానికి, బాంబులు, అరెస్టులు ఆయన శాఖ పరిధిలోకిరాని అంశాలు! అయినా ఆరోజు పొంగులేటి మాటలకు కాంగ్రెస్ నేతలంతా జబ్బలు చరుచుకున్నారు. ఈరోజు అదే మంత్రి.. తన శాఖ పరిధి దాటి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్నదని చెప్తే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఒంటికాలిపై లేచారు. ఇతరుల › 5వ పేజీలో

### ముఖ్యమంత్రి రేవంత్‌పై నల్లగొండ నేతల గుస్సా

చెప్పాపెట్టకుండా ఇన్‌చార్జి మంత్రులను మార్చడంపై కినుక

కొత్త ఇన్‌చార్జి మంత్రిపైనా కనీస సమాచారం లేదని ఆగ్రహం › 5

మంత్రి పదవులు రాలేదని ఇప్పటికే రాజగోపాల్, బాలూనాయక్ నారాజ్



### ఖాజాగూడ భూమిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిటిషన్

సర్కారు భూమిలో నిర్మాణ ప్రాజెక్టు

27 ఎకరాల్లో 42 అంతస్థుల భవనాలు

హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేసిన నలుగురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు

మరోసారి చర్చనీయాంశంగా మారిన 'ముఖ్య'నేత తెర వెనక మంత్రాంగం › 5

### రీపోస్టింగ్ ఆర్డర్‌కు 20 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన ములుగు డీఈవో

సంగారెడ్డి జిల్లాలో లంచంతో పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి › 6

### జనగణనకు కేంద్రం నోటిఫికేషన్ › 7

13 వేల కోట్ల ఖర్చుతో 2 దశల్లో..

జనాభా లెక్కలతోపాటే కులగణన








### కట్టేటప్పుడు మీరు కండ్లు మూసుకున్నారా?

నగరంలో అక్రమ నిర్మాణాలు కనిపిస్తలేవా?

నిర్మాణాలు పూర్తయ్యాక అధికార ప్రతాపమా?

జీహెచ్‌ఎంసీ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యమెందుకు?

ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదా? › 6

మీ సెటిల్‌మెంట్స్‌కు చట్టం చేసుకోండి: హైకోర్టు

### రైతులందరికీ పెట్టుబడి సాయం!

రాబోయే 9 రోజుల్లో 9వేల కోట్లు జమచేస్తాం

కల్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కష్టాలు

రైతునేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్

**రేవంత్ పాలనను ఇతర రాష్ట్రాలూ కోరుకుంటున్నయ్: మంత్రి తుమ్మల**

హైదరాబాద్, జూన్ 16(నమస్తే తెలంగాణ): వానకాలం రైతుభరోసా పెట్టుబడి సాయం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 1.49 కోట్ల ఎకరాలకు సంబంధించి 70.11 లక్షల మంది రైతులకు రైతుభరోసా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. సోమవారం › 5వ పేజీలో

### గోదావరి బనకచర్లపై ఏపీ దూకుడు



తెలంగాణ అభ్యంతరాలు బేఖాతరు

టీవోఆర్ కోసం కేంద్రానికి ప్రతిపాదన

నేడు ఈఏసీ సమావేశంలో చర్చ › 9

ఏపీకి అనుమతులు ఇవ్వకూడదని కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ